రిపబ్లిక్ డే వేడుకలను శుక్రవారం దిల్‌సుఖ్‌నగర్, ఎల్‌బీనగర్ జోన్‌ల పరిధిలోని అన్ని ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, అధికారులు, అనధికారులు ఆయా ప్రాంతాలలో త్రివర్ణ పతాకాలను ఆవిష్కరించారు. పలు ప్రాంతాలలో చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

- ఎల్బీనగర్, దిల్‌సుఖ్‌నగర్ జోన్ బృందం, ఆంధ్రజ్యోతి



పీ అండ్ టీ కాలనీలో బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మువ్వన్నెల జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి



సుబ్రహ్మణ్యనగర్ క్రాస్ రోడ్డు వద్ద జెండా ఆవిష్కరిస్తున్న కార్పొరేటర్ జంగం శ్వేతామధుకర్ రెడ్డి, తదితరులు



తొర్రూర్ వార్డు కార్యాలయం వద్ద జాతీయ జండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, చైర్ పర్సన్ మల్‌రెడ్డి అనురాధ, తదితరులు



మన్సూరాబాద్ డివిజన్‌లలోని హెచ్‌డీఎఫ్ బ్యాంక్, పెయింటర్ కార్మిక సంఘం వద్ద జాతీయ జండాను ఆవిష్కరిస్తున్న టీపీసీసీ ప్రతినిధి సీనియర్ కాంగ్రెస్ నాయకుడు జక్కిడి ప్రభాకర్‌రెడ్డి

రెపరెపలాడిన త్రివర్ణం

గణతంత్ర సంబురం



శాలివాహన మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ఎదుట జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న ముసారాంబాగ్ కార్పొరేటర్ భొక్కా భాగ్యలక్ష్మీరెడ్డి



సరూర్‌నగర్‌లో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి అంజన్, సాతెల్లి సాయిముదిరాజ్



ఆర్‌కేపురం డివిజన్ అలకాపురి, ఎస్‌బీఐకాలనీ, టెలిఫోన్ కాలనీ, ఎన్‌టీఆర్‌నగర్‌లలో జాతీయ పతాకాలను ఆవిష్కరిస్తున్న పీసీసీ ప్రతినిధి దేప భాస్కర్‌రెడ్డి



గడ్డిఅన్నారం డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దుల వేణు యాదవ్ ఆధ్వర్యంలో త్రివర్ణపతాకాన్ని ఆవిష్కరిస్తున్న ఎల్‌బీనగర్ కాంగ్రెస్ ఇన్‌చార్జి మల్‌రెడ్డి రాంరెడ్డి



చంచల్‌గూడ జైలు వద్ద గణతంత్ర వేడుకలలో అవార్డులు సాధించిన అధికారులతో సూపరింటెండెంట్ శివకుమార్ గౌడ్



వనస్థలిపురం భాష్యం స్కూల్‌లో జరిగిన గణతంత్ర దినోత్సవంలో విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న డీఆర్‌డీఓ శాస్త్రవేత్త నడికుడి నరేందర్



బడంగ్‌పేట్ మునిసిపల్ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణలో కమిషనర్ సుమన్‌రావు, మేయర్ పారిజాతారెడ్డి, డిప్యూటీ మేయర్ శేఖర్, కార్పొరేటర్లు



ఎల్‌బీనగర్‌లోని బీజేపీ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరణలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు సామ రంగారెడ్డి



గుర్రంగూడలోని మైనారిటీ గురుకుల విద్యాలయంలో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న కార్పొరేటర్ గడ్డం లక్ష్మారెడ్డి, ఆర్‌ఎల్‌సీ శ్రీనివాస్‌రెడ్డి, ప్రిన్సిపాల్ సంజీవరెడ్డి తదితరులు



పెద్దఅంబర్‌పేట్ మున్సిపల్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న కమిషనర్ రవీందర్‌రెడ్డి. చైర్‌పర్సన్ స్వప్న, వైస్ చైర్‌పర్సన్ సంపూర్ణరెడ్డి, కౌన్సిలర్లు



అబ్దుల్లాపూర్‌మెట్ తహసీల్దార్ కార్యాలయంలో జాతీయ జెండాకు గౌరవ వందనం చేస్తున్న తహసీల్దార్ రవీందర్‌దత్తు, అధికారులు, సిబ్బంది.



ఎల్‌బీనగర్ పీఎస్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న ఏసీపీ జానకిరెడ్డి



కంచన్‌బాగ్ డీఆర్‌డీఓ టౌన్‌షిప్‌లో నిర్వహించిన గణతంత్ర దినోత్సవంలో ఎస్టేట్ మేనేజర్ చీఫ్ ఇంజనీర్, డాక్టర్ షేక్‌గౌస్ మొహిద్దీన్



హస్తినాపురం డివిజన్ నందనవనంలోని వార్డు కార్యాలయంలో నిర్వహించిన జెండా వేడుకల్లో కార్పొరేటర్ సుజాతనాయక్



చంపాపేటలోని సీఐటీయూ డ్రైవర్స్ యూనియన్ వద్ద నిర్వహించిన జెండా వేడుకల్లో కార్పొరేటర్ వంగా మధుసూధన్‌రెడ్డి



కుంట్లూర్ ఆర్‌ఎన్‌ఆర్ కాలనీ ఫేజ్-3లో జాతీయ జెండాకు వందనం చేస్తున్న సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రవీంద్రచారి తదితరులు



దిల్‌సుఖ్‌నగర్‌లోని నవ్య జూనియర్ కళాశాలలో జాతీయ పతాకాన్ని ఎగురవేస్తున్న నోబుల్ విద్యా సంస్థల చైర్మన్ ఆర్.రాజేశ్వర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ భాస్కర్‌రావు తదితరులు



ఫతుల్లాగూడలో జెండా వందనం చేస్తున్న బీఆర్‌ఎస్ ఎల్‌బీనగర్ ఇన్‌చార్జి రామ్మోహన్‌గౌడ్ తదితరులు



తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ మనుమయ సంఘం రాష్ట్ర కార్యాలయంలో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణమాచారి, బాలాచారి, రమేష్, శ్రీరాములు, శంకరాచారి తదితరులు



మహాత్మాగాంధీ లా కళాశాలలో జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న చైర్మన్ గంగుల గోవర్దన్‌రెడ్డి,



చంచల్‌గూడలోని జైళ్ల శాఖ పరేడ్ గ్రౌండ్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం చేస్తున్న డీజీ సౌమ్యమిశ్రా, ఐజీలు రాజేష్, మురళీబాబు

ఖైదీల కుటుంబాలకు జీవనోపాధికి రుణాలు

● జైళ్ల శాఖ డీజీ సౌమ్యమిశ్రా

సైదాబాద్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): శిక్ష అనుభవిస్తున్న ఖైదీల కుటుంబసభ్యులకు జీవనోపాధి సహాయం కోసం రుణాలు అందజేస్తున్నట్లు జైళ్ల శాఖ డీజీ డాక్టర్ సౌమ్యమిశ్రా తెలిపారు. చంచల్‌గూడలోని జైళ్ల శాఖ సీకా పరేడ్ గ్రౌండ్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలకు హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డీజీ మాట్లాడుతూ ఇప్పటికే రూ.1.5కోట్లు రుణాలు అందజేసినట్లు చెప్పారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో జైళ్లను ఆధునీకరించనున్నామని అన్నారు. కొత్తగా సిద్దిపేటలో హై సెక్యూరిటీ జైలు ఏర్పాటు చేస్తున్నామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఐజీలు వై.రాజేష్, మురళీబాబు, డీఐజీలు డాక్టర్ శ్రీనివాస్, సంపత్, చంచల్‌గూడ జైలు సూపరింటెండెంట్ నవాబ్ శివకుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌వోటీ ఎస్సై రాజుకు ప్రశంసాపత్రం

సరూర్‌నగర్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): ఎస్‌వోటీ మహేశ్వరం జోన్ ఎల్‌బీనగర్ ఎస్సై ఎ.ఎ.రాజుకు గణతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం కొంగరకలాన్‌లోని కలెక్టరేట్‌లో నిర్వహించిన వేడుకల్లో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక ప్రశంసాపత్రం అందజేశారు. రాజు అసెంబ్లీ ఎన్నికల సమయంలో రూ.5.02 కోట్ల విలువైన 1760 కిలోల గంజాయిని పట్టుకోవడంలో కీలకపాత్ర పోషించారు. అదేవిధంగా ఓ రౌడీషీటర్ హత్య కేసును 24గంటల్లోనే ఛేదించడంలో ప్రధాన పాత్ర పోషించి ఎనిమిది మంది నిందితులను అరెస్టు చేయించారు. ఇందుకుగాను ఆయన ప్రతిభను గుర్తించిన రాచకొండ సీపీ సుధీర్‌బాబు రాజును ప్రశంసాపత్రానికి ఎంపిక చేయగా, శుక్రవారం కలెక్టర్ శశాంక ఆయనకు ప్రశంసాపత్రాన్ని అందజేసి అభినందించారు.



కలెక్టర్ శశాంక నుంచి ప్రశంసాపత్రం అందుకుంటున్న ఎస్సై రాజు



ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న వనస్థలిపురం కమ్మ సేవాసంఘం ప్రతినిధులు

ఎన్టీఆర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

వనస్థలిపురం, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): తెలుగుజాతి ఖ్యాతిని ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయుడు దివంగత నందమూరి తారకరామారావు ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చెయ్యాలని కమ్మ సేవాసంఘం వనస్థలిపురం ప్రతినిధులు పిలుపునిచ్చారు. కమ్మ సేవాసంఘం వనస్థలిపురం ఎగ్జిక్యూటివ్ కమిటీ ఆధ్వర్యంలో వనస్థలిపురంలోని సంఘం కార్యాలయంలో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆలపాటి రాజా (దుబాయ్ రాజా) చేతుల మీదుగా ఆవిష్కరించారు. అనంతరం ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఎం.వి.కృష్ణారావు, బోయపాటి చిరంజీవి, వెలగ చంద్రశేఖర్, బత్తుల వెంకట ఫణిరాజు, దండమూడి వెంకటేశ్వర్లు, కానూరి త్రినాథ్ ప్రసాద్, కంభంపాటి ప్రసాద్, ముప్పా లక్ష్మణ్‌రావు, పొందూరి వెంకటేశ్వరరావు, బాలాజీ ప్రసాద్, గద్దె రవిచంద్ర, కె.మధు, సుంకర దాస్, పెమ్మసాని వెంకటేశ్వర్లు, ఎం.వి.రావు, యలమంచిలి పూర్ణచంద్ర రావు తదితరులు పాల్గొన్నారు.



ప్రశాంత్‌నగర్ సంక్షేమ సంఘం నూతన కమిటీ సభ్యులు

ప్రశాంత్‌నగర్ సంక్షేమ సంఘం కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

వనస్థలిపురం, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): వనస్థలిపురం డివిజన్ పరిధిలోని ప్రశాంత్‌నగర్ సంక్షేమ సంఘం నూతన కమిటీని శుక్రవారం జరిగిన కాలనీ సర్వసభ్య సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీ అధ్యక్షులుగా వి.బాలాజీనాథ్, ఉపాధ్యక్షులుగా ఆర్.కృష్ణారెడ్డి, కార్యదర్శిగా డి.కరుణాకర్ రెడ్డి, సహాయ కార్యదర్శిగా యు.వీ.ఎన్ బాబు, కోశాధికారిగా అంజయ్య యాదవ్, కార్యవర్గ సభ్యులుగా పి.గోవర్ధన్, సిహెచ్.జానకి రాములు, బి.మల్లారెడ్డి, జి.ఎస్.ఆర్.సీ మూర్తి, కె.రవికాంత్, ఎల్.శ్రీధర్‌గౌడ్‌లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ కాలనీలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చెస్తామన్నారు. తమ నియామకానికి కృషి చేసిన కాలనీవాసులకు వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



శాసనమండలి సభ్యుడిగా ఎంపికైన ప్రొఫెసర్ కోదండరామ్‌ను కలిసి సత్కరిస్తున్న మాజీ ఎంపీ మధుయాష్కీగౌడ్, టీజేఎస్ జిల్లా అధ్యక్షుడు పల్లె వినయ్‌కుమార్ తదితరులు

-ఎల్‌బీనగర్,ఆంధ్రజ్యోతి

సీఎస్ఆర్ కాలనీ అధ్యక్షుడిగా సత్తిపండు

హయత్‌నగర్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): మన్సూరాబాద్ డివిజన్‌లోని సీఆర్‌ఎస్ కాలనీ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షుడిగా ముత్యాల రాజశేఖర్‌రావు, కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా మెంగ సత్తిపండు, ఉపాధ్యక్షుడిగా సుర్వి శ్రీనివాస్‌గౌడ్, ప్రధాన కార్యదర్శిగా గండెబోయిన లింగయ్య యాదవ్, కోశాధికారిగా పల్లె గోపాల్‌గౌడ్, సంయుక్త కార్యదర్శులుగా సతీష్‌యాదవ్, నాగార్జున, రజినీకాంత్‌గౌడ్, సలహాదారులగా శ్రీపాద సత్యనారాయణచారి, ఉపేందర్‌రెడ్డి, రవీందర్‌రావు, కార్యనిర్వాహక కార్యదర్శులుగా గంగబోయిన యాదయ్య, శ్రీనివాస్‌గౌడ్, రామాచారి, తీగల రమేష్, రాజమల్ల శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులుగా ఎర్ర శ్రీనివాస్, శ్రీధర్‌చారి, కిరణ్, దుర్గయ్య, కమలహాసన్, ఆంజనేయులు, శ్రీనాథ్, మోహన్‌రెడ్డి, కుమార్ గౌడ్, వేణుగోపాల్‌రెడ్డి, కిష్టయ్య, అశోక్‌లు ఎంపికైనారు. తన ఎంపికకు సహకరించిన కాలనీ ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.



మన్సూరాబాద్ డివిజన్ సీఎస్ఆర్ కాలనీ సంక్షేమ సంఘం కార్యవర్గం



కాలనీ అధ్యక్షుడిగా రెండోసారి ఎన్నికైన లట్టుపల్లి రమేష్‌రెడ్డి

దుర్గాభవానీనగర్ కాలనీ అధ్యక్షుడిగా లట్టుపల్లి రమేష్‌రెడ్డి

చంపాపేట, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): చంపాపేట డివిజన్‌లోని దుర్గాభవానీనగర్‌కాలనీ అధ్యక్షుడిగా రెండోసారి శుక్రవారం లట్టుపల్లి రమేష్‌రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కాలనీ సంక్షేమ సంఘం భవనంలో జరిగిన సమావేశంలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా లట్టుపల్లి రమేష్‌రెడ్డి, ఉపాధ్యక్షుడుగా ఆకుతోట వెంకట్, ప్రధాన కార్యదర్శిగా ఎలిమినేటి నిష్కంత్‌రెడ్డి, సంయుక్త కార్యదర్శిగా జి.రాజేందర్‌గౌడ్, కోశాధికారిగా బి.హెచ్.నాగేశ్వర్‌రావు, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా పన్నాల హోమ్‌రెడ్డి, లీగల్ అడ్వయిజర్‌గా వి.శ్రీనివాస్‌రెడ్డిలను కాలనీ ప్రతినిధులు ఎన్నుకున్నారు. కాలనీ ప్రతినిధులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.